## భద్రాద్రి క్లస్టర్ క్రీడా ఎంపికలు ప్రారంభం

**క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపు**





**టేకులపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి)**

బద్దుతండా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో భద్రాద్రి క్లస్టర్ స్థాయి క్రీడా ఎంపికలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. మూడు రోజులపాటు జరిగే ఎంపికల్లో వివిధ ఏకలవ్య పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కె. తిరుపతి, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, పోశాలు, సర్దార్, సర్పంచులు నరేష్, కోరం సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎస్ఎన్ కార్మికుల బకాయిలు చెల్లించాలి

**- బకాయిలు చెల్లించిన తర్వాతే కంపెనీ వాహనాలు తరలించాలి: ఐఎఫ్‌టీయూ**



**టేకులపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**

ఎల్ఎస్ఎన్ కంపెనీలో పనిచేసిన కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించిన తర్వాతే కంపెనీ వాహనాలు, యంత్రాలను తరలించాలని ఐఎఫ్‌టీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు కే.ఓ.సీ.పీ.వోతో పాటు టేకులపల్లి సీఐ, బోడు ఎస్ఐలకు వినతిపత్రాలు అందజేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ మాట్లాడుతూ.. కార్మికులకు సుమారు 15 నెలల ఈపీఎఫ్, జీతాలు, బోనస్ తదితర బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఒక్కో కార్మికుడికి రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బకాయిలు చెల్లించకుండా వాహనాల తరలింపునకు సింగరేణి అనుమతి ఇవ్వకూడదని, అనుమతిస్తే సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్మికులు హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘురాం, శ్రీను, అశోక్, లాలయ్య, రత్నాచారి, మోహన్, వస్త్రం లక్ష్మయ్య, రామసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు, ఉత్సవ కమిటీల సహకారంతో గణేష్ నిమజ్జనం ప్రశాంతం

**- నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు, పోలీసుల నిరంతర పర్యవేక్షణ**





**ఖమ్మం, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి ఖమ్మం బ్యూరో):**

భక్తులు, ఉత్సవ కమిటీల సహకారంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బుధవారం ముస్తఫానగర్ చౌరస్తా వద్ద గణేష్ నిమజ్జన శోభాయాత్రను సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి ప్రత్యేక ఘాట్ ఏర్పాటు చేసి, భక్తుల భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు, పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని పేర్కొన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో శోభాయాత్రలో పాల్గొనాలని కోరారు. చిన్నారులు, వృద్ధులు, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ధంసలాపురం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు, భక్తుల రాకపోకలు, భద్రతా చర్యలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్షుడు వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె.జయపాల్‌రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం.శ్రీహరి, సెక్రటరీ డోవలె సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : మంత్రి పొంగులేటి

**- తల్లాడలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు**







**తల్లాడ, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**

విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆకాంక్షించారు. తల్లాడ టౌన్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి కన్వెన్షన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని వారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. భక్తులు సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు నంబూరు మోహన్‌రావు, వేమిశెట్టి నాగన్న, జవ్వాజి సుబ్బారావు, జవ్వాజి నరసింహారావు, దార విష్ణుమోహన్‌రావు, సంఘం కమిటీ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుడి కుటుంబానికి రూ.4 లక్షల చెక్

**- బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఐఎన్‌టీయూసీ నాయకులు**





**ఖమ్మం, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**

మిషన్ భగీరథ పాలేరు సెగ్మెంట్‌లో ఎల్అండ్‌టీ ఆధ్వర్యంలో పనిచేసిన కార్మికుడు చందనబోయిన గాంధీ మృతిచెందడంతో ఆయన కుటుంబానికి రూ.4 లక్షల ఆర్థిక సహాయం అందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఇన్‌చార్జి దయాకర్‌రెడ్డి, జిల్లా మిషన్ భగీరథ ఎస్సీ జి.శేఖర్‌రెడ్డి, ఎల్అండ్‌టీ జిల్లా మేనేజర్ టి.ఎల్.కె.రెడ్డి చేతుల మీదుగా గాంధీ భార్య శ్రావణి, కుమార్తె రోజాకు చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కొత్త సీతారాములు, ఎల్అండ్‌టీ హెచ్ఆర్ హరిప్రసాద్, ఎస్.కె.భాష, కాంగ్రెస్ నాయకుడు కోసూరి శ్రీను, ఐఎన్‌టీయూసీ భగీరథ జిల్లా అధ్యక్షుడు వేల్పుల అనంతరాములు, ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా మధుసూదన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి గొడ్ల నరసింహారావు, కోపూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తైదల వీరస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లగడపాటి జోగారావు, సబ్‌స్టేషన్ అధ్యక్షుడు తగరం శ్రీకాంత్, మిషన్ భగీరథ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## రైతాంగానికి అండగా ప్రజా ప్రభుత్వం

**- సిరిపురం మేజర్ ద్వారా త్వరలో సాగునీటి విడుదల: మంత్రి తుమ్మల**



**తల్లాడ, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**

సిరిపురం మేజర్ కాల్వ ద్వారా త్వరలోనే సాగునీటిని విడుదల చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన స్వగ్రామమైన గండుగలపల్లిలో తల్లాడ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుండేటి వీరారెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మర్సకట్ల బాబురావు మంత్రిని కలిసి రైతుల సాగునీటి సమస్యను వివరించారు.
పంటలకు ప్రస్తుతం నీరు అత్యవసరమని, సిరిపురం మేజర్ ద్వారా త్వరగా నీరు విడుదల చేయాలని వారు వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. మేజర్ కాల్వ పనులు తుది దశలో ఉన్నందున నీటి విడుదలలో స్వల్ప జాప్యం జరిగిందని, పనులు పూర్తికాగానే సాగునీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వానను సైతం ఓడించిన తండ్రి ప్రేమ

**- కుమారుడిని భుజాన ఎక్కించుకుని బడికి తీసుకెళ్లిన సురేష్ నాయక్**



**టేకులపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**

వర్షం కురుస్తున్నా కుమారుడి చదువుకు ఆటంకం కలగకూడదన్న తండ్రి బాధ్యతకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం భీమ్‌సింగ్ తండాకు చెందిన సురేష్ నాయక్ నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. భారీ వర్షంలోనూ తన కుమారుడిని భుజాన ఎక్కించుకుని, గొడుగు పట్టుకుని బడికి తీసుకెళ్లారు. తాను వర్షంలో తడుస్తున్నా కుమారుడిని మాత్రం వర్షం నుంచి కాపాడుతూ పాఠశాలకు తీసుకెళ్లిన దృశ్యం స్థానికులను ఆకట్టుకుంది. చదువుకు వాతావరణ పరిస్థితులు అడ్డంకిగా మారకూడదన్న ఆయన ఆలోచన, పిల్లల పట్ల తండ్రి ప్రేమ, బాధ్యతకు ప్రతీకగా నిలిచింది. సురేష్ నాయక్ తీరుపై గ్రామస్థులు, నెటిజన్లు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# సీలింగ్ భూములకు పట్టాలు చేపిస్తాం

**- పట్టాల పేరిట లక్షలు చేతులు మారుతున్నాయా**

**- లంచం ఇచ్చి రెండు నెలలు గడిచినా పట్టా కాకపోవడంతో వెలుగులోకి వచ్చిన వ్యవహారం**

**- సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయంపై ఆరోపణలు**

**- ఏజెంట్ల తీరుపై విమర్శలు**



**సుజాతనగర్, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి)**

సీలింగ్ భూమికి పట్టా చేయిస్తామంటూ ఓ రెవెన్యూ అధికారి పేరు చెప్పి భారీగా డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లో కలకలం రేపుతున్నాయి. పట్టా చేయించేందుకు బేరం కుదుర్చుకుని ముందస్తుగా లక్షల్లో తీసుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. డబ్బులు తీసుకుని రెండు నెలలు గడిచినా పట్టా ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

**రెవిన్యూ అధికారి పేరిట బేరం.. లక్షల్లో అడ్వాన్స్?**

బయటకు లీక్ అయినా కాల్ రికార్డు ప్రకారం సీలింగ్ భూమికి పట్టా చేయిస్తామని చెప్పిన ఓ మధ్యవర్తి సుజాతనగర్ రెవెన్యూ కార్యాలయానికి చెందిన ఓ అధికారి పేరిట లక్షల్లో లంచం అడ్వాన్స్‌గా తీసుకోగా, డబ్బులు చెల్లించి సుమారు రెండు నెలలు గడిచినా పట్టా చేయకపోవడంతో డబ్బులు ఇచ్చింది పట్టా చేసేందుకు కానీ రేపు మాపు అంటూ కాలం వెళ్ళదిసేందుకు కాదని బాధితుడు నిలదీయగా కూర్చుని మాట్లాడుదామంటూ మధ్యవర్తి సర్దిచెపుతున్నాడు.

**కార్యాలయంలో ఏజెంట్ల హవా?**

సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయంలో కొందరు వ్యక్తులు ఏజెంట్లుగా వ్యవహరిస్తూ, ప్రజలు-అధికారుల మధ్య మధ్యవర్తులుగా ఉంటున్నారనే ఆరోపణలు ఎప్పటి నుండో వినిపిస్తున్నాయి. వీరు కార్యాలయంలోనే ఎక్కువ సమయం ఉంటూ రెవెన్యూ సంబంధిత పనులు చేయిస్తామని ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారికంగా నేరుగా పరిష్కరించాల్సిన పనులకు కూడా మధ్యవర్తులు అడ్డుగా నిలుస్తున్నారని, అనంతరం సంబంధిత అధికారి పేరు చెప్పి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో కొందరు అధికారులు, మధ్యవర్తుల మధ్య వాటాల పంపకం జరుగుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**మధ్యవర్తులకు ఇచ్చే సమయంలో కొంచం సామాన్యులకు కేటాయించరా ?**

రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు అధికారులను కలవడం కష్టంగా మారుతోందని పలువురు వాపోతున్నారు. అదే సమయంలో మధ్యవర్తులుగా వ్యవహరించే వ్యక్తులకు అధికారులు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో తమ పనులు అధికారికంగా చేసుకునే అవకాశం లేక, తప్పని సరి పరిస్థితుల్లో మధ్యవర్తులను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించేనా?**

సీలింగ్ భూమికి పట్టా చేయిస్తామంటూ బేరం కుదుర్చుకుని లక్షల్లో అడ్వాన్స్‌గా తీసుకున్నారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అదే విధంగా తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై కూడా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పోషకాహారంతోనే చిన్నారుల ఆరోగ్య వికాసం

**రక్తహీనతను నివారించాలి.. తల్లులు పౌష్టికాహారంపై దృష్టి సారించాలి**



**టేకులపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**

చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకమని ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి అన్నారు. 9వ మైల్ తండా అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి, సమతుల్య ఆహారం, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. సర్పంచ్ భానోత్ పూర్ణ మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం అవసరమని, వయస్సుకు అనుగుణంగా సమతుల్య ఆహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి.సంధ్యారాణి, బి.నీరజ, ఆర్.రాంబాయి, డి.నాగమణి, తల్లులు, కిశోర బాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
గురువారం , సెప్టెంబర్ 25 , 2026

# సెంట్రల్ లైటింగ్ నిర్వహణపై నిర్లక్ష్యం వీడండి

## సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి: ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**
నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులపై సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సెంట్రల్ లైటింగ్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివైడర్లపై ఏర్పాటు చేసిన లైట్లు వెలగక రాత్రివేళల్లో రహదారులు చీకటిగా మారుతున్నాయని, దీంతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లైట్లు వెలగని ప్రాంతాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, నిర్దేశిత గడువులోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, డీపీవో అనూష, ఎంపీడీవోలు సుభాషిణి, సుస్మిత, మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖ, మండల ప్రజా పరిషత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల మరణ, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.25 లక్షలకు పెంచాలి




## - ఐలు ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదుట ధర్నా

**కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**
న్యాయవాదుల మరణ, రిటైర్మెంట్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలని, న్యాయవాదులకు వైద్య సహాయాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, జూనియర్ న్యాయవాదులకు ఐదేళ్లపాటు నెలకు రూ.10 వేల స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం జిల్లా కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. ఐలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారు పురుషోత్తమరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం అందుతున్న రూ.10 లక్షల మరణ, రిటైర్మెంట్ సహాయం సరిపోదని, రూ.25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. వైద్య బీమాను రూ.5 లక్షలకు పెంచడంతో పాటు, కొత్తగా వృత్తిలోకి వచ్చే జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యుడు జలసూత్రం శివరాం ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.వి.ప్రసాదరావు, అధ్యక్షుడు పి.కిషన్‌రావు తదితరులు ప్రసంగించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ ముదుల్కర్, ప్రధాన కార్యదర్శి జి.మహేశ్వరరావుతో పాటు సీనియర్ న్యాయవాదులు ఎల్.సత్యనారాయణ, వి.నాగిరెడ్డి, జి.రామమూర్తి, కె.నాగేశ్వరరావు, ఎం.ఉషారాణి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కె.పుల్లయ్య, ఆర్.రామారావు, బి.అరుణ్‌చంద్, జి.కె.అన్నపూర్ణ, ఎస్.వెంకటనర్సయ్య, టి.రమేష్, యు.అరుణ్, ఏ.రవికుమార్, డి.రవికుమార్, పి.రామారావు, పి.రవివర్మ, పగిడిపల్లి రవి, కె.అభిలాష్, ఎస్.రామారావు, బి.రమేష్, లీలావతి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు. మణుగూరు, భద్రాచలం, ఇల్లందు కోర్టుల న్యాయవాదులు కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు.

# సకల జనావళి కొలిచి పూజించే దేవుడు గణేషుడు

## ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర





**పాల్వంచ, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**
సకల జనావళి కొలిచి పూజించే దేవుడు గణేషుడని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్రల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత పాల్వంచలో జీడీకే యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో కొత్వాల శ్రీనివాసరావుతో పాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులుఉత్సాహంగానిమజ్జనశోభాయాత్రలో పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం మాజీ కౌన్సిలర్ బండారి

## గణేష్ ఉత్సవాల్లో అన్నప్రసాద కార్యక్రమం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**
అన్నం పరబ్రహ్మ స్వరూపమని బిఆర్ఎస్ నేత, మాజీ కౌన్సిలర్ బండారి అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాలగణపతి సేన ఆధ్వర్యంలో బుధవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. గోపు వెంకటరమణ, రవీందర్ కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని బండారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ అన్నదానం ఆధ్యాత్మికంగా పవిత్రమైన సేవా కార్యక్రమమని అన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డం శాంతిప్రియ, ఏమునూరి శివ, పంది రాజు, రజనీకాంత్, గడ్డం ప్రభాకర్ పవన్, రాకేష్, మనోజ్, కిరణ్, భాస్కర్, నరేష్, రూప బండారి, మునిగ సుజాత, రాజ్యలక్ష్మి, సౌజన్య, సృజన, స్రవంతి, వరలక్ష్మి, సంధ్య, పావని తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చిన ఎండి. రజాక్ జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా జ్యోతి వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్ల పంపిణీతో పాటు రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్‌లలో యాచకులకు అన్నదానం చేపట్టారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. డీఎల్ఆర్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఏరియాలోని మైన్స్, ఓపెన్‌కాస్ట్, వివిధ డిపార్ట్‌మెంట్లలో ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉద్యోగులకు టీ, అల్పాహారం అందించారు. రామవరం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలోనూ వేడుకలు నిర్వహించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎండి. రజాక్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో ఐఎన్‌టీయూసీ నాయకులు సకినాల సమ్మయ్య, పోచం శ్రీనివాస్, మల్లారపు కొమురయ్య,



భీముడు, కాసర్ల సమ్మయ్య, మెంగాని అశోక్, ఫిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, డి. శంకర్ బాబు, కె. నటరాజ్, సీహెచ్ సాగర్, జి. మల్లికార్జునరావు, ఇంచార్జులు జల్లి కిరణ్, భాను కమల్, బొద్దుల రవీందర్, జోసెఫ్ కిషోర్, వీరభద్రం, నాయకులు రాజశేఖర్, ఎస్. ప్రభాకర్, ఖాజా పాషా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో గణనాథుని నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎంపిపి సోనా



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**
మండలంలోని రేగళ్ల పెద్దతండలో రామాలయం వద్ద కొలువైన వరసిద్ధి వినాయకుని నిమజ్జన శోభాయాత్రను భక్తులు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. "జై బోలో గణేష్ మహారాజ్‌కి జై" అంటూ భక్తిశ్రద్ధలతో నినాదాలు చేస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య సోనా పాల్గొని మండల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవ రాత్రుల పూజల అనంతరం నిర్వహించిన శోభాయాత్రలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# హరిణి మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి

## - బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: కూనంనేని సాంబశివరావు





**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**
జూలూరుపాడు మండలం వెంగన్నపాలెంలో నర్సింగ్ విద్యార్థిని హరిణి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులను గుర్తించి కఠినంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. హరిణి మృతదేహంపై గాయాలు కనిపించడంతో ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటన విషయం తెలుసుకున్న కూనంనేని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని హరిణి మృతదేహాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భవిష్యత్తు ఉన్న విద్యార్థిని అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం బాధాకరమన్నారు. మహిళల భద్రతకు సంబంధించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. హరిణి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, ఘటనను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఉప సర్పంచ్ పాషా తదితరులు ఉన్నారు.

# సహకార బ్యాంకు ద్వారా రైతులకు రుణ సదుపాయం



**పాల్వంచ, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**
పాల్వంచ మండల రైతులకు డీసీసీబీ ద్వారా వివిధ రకాల రుణ సదుపాయాలు కల్పించనున్నట్లు పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, డీసీసీబీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.
డీసీసీబీ ద్వారా దీర్ఘకాలిక రుణాలు ఎకరానికి రూ.5 లక్షల వరకు 10.5 శాతం వడ్డీతో, ట్రాక్టర్లు, పశువులు, గొర్రెలు, మేకల కొనుగోలుకు రుణాలు అందించనున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణానికి రూ.30 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో డీసీసీబీ మేనేజర్ ఎ. స్వప్న, సూపర్వైజర్ ఎస్. పూర్ణచందర్‌రావు, ఎఫ్ఎల్‌సీ వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామమోహన్‌రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, సీఈఓ జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి

## కార్మిక వాడలు, బొగ్గు గనుల వద్ద కేక్ కటింగ్ కార్యక్రమాలు



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి)**
సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ జన్మదిన వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఐఎన్‌టీయూసీ శ్రేణులు కార్మిక వాడలు, బొగ్గు గనుల వద్ద కేకులు కట్ చేసి రజాక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
రజాక్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముందస్తుగా ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్తగూడెంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, కనుకుంట్ల శీను, వాసు, జల్లి కిరణ్, సత్తార్ పాషా, అజయ్, మహేష్, ఉపేందర్, వినోద్ భూన్, సంపత్, రాము, బోలె, రవికాంత్, ఎస్. ప్రభాకర్ తదితర నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**చుంచుపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):**
మండలంలోని విద్యానగర్ కాలనీలో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న వరసిద్ధి వినాయక మండపాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యానగర్ భక్తుల ఆహ్వానం మేరకు మండపానికి చేరుకున్న ఆయన వినాయకుడికి పూజలు చేసి ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న వినాయకుడికి కొబ్బరికాయలు, ఉండ్రాళ్లు సమర్పించి భక్తితో వీడ్కోలు పలకాలని కోరారు. వినాయకుడి ఆశీస్సులతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్‌రావు, భద్రాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ




చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ కృష్ణ, డాక్టర్ నరేష్ దంపతులు, టీచర్ కృష్ణ, నాగబాబు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు ద్వారా రైతులకు రుణ సదుపాయం



**పాల్వంచ, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):** పాల్వంచ మండల రైతులకు డీసీసీబీ ద్వారా వివిధ రకాల రుణ సదుపాయాలు కల్పించనున్నట్లు పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, డీసీసీబీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.డీసీసీబీ ద్వారా దీర్ఘకాలిక రుణాలు ఎకరానికి రూ.5 లక్షల వరకు 10.5 శాతం వడ్డీతో, ట్రాక్టర్లు, పశువులు, గొర్రెలు, మేకల కొనుగోలుకు రుణాలు అందించనున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణానికి రూ.30 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
సమావేశంలో డీసీసీబీ మేనేజర్ ఎ. స్వప్న, సూపర్వైజర్ ఎస్. పూర్ణచందర్‌రావు, ఎఫ్ఎల్‌సీ వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామమోహన్‌రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, సీఈఓ జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేయాలి

### గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతి



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి)** ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన అభ్యర్థులతోనే 100 శాతం ఉద్యోగాలను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ జీఓ ఎంఎస్ నం.18, తేదీ 16-07-2024 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సంక్షేమానికి సంబంధించిన చర్యలను వేగవంతం చేయాలని కోరారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, ఆర్టికల్ 244(1), 1/59, 1/70 చట్టాలు, 1996 పీసా చట్టం నిబంధనల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన అభ్యర్థులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 29 ప్రభుత్వ శాఖల్లో 100 శాతం రిజర్వేషన్ అమలుతో పాటు తెలంగాణలోని ఐటీడీఏ పరిధిలో బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జానకిరాం నాయక్, అడ్వకేట్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హరిణి మృతిపై కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల ఆగ్రహం

**- న్యాయం చేయాలంటూ ప్రధాన రహదారిపై రాస్తారోకో**

**- నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్.. కొద్దిసేపు స్తంభించిన రాకపోకలు**





**జూలూరుపాడు, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):** బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని హరిణి మృతిపై కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జూలూరుపాడు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఆందోళనతో ప్రధాన రహదారిపై కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం హరిణి మృతదేహం జూలూరుపాడుకు చేరుకోగా కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రహదారిపై బైఠాయించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని వివరించినప్పటికీ, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వారు ఆందోళన కొనసాగించారు.

**కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి తుమ్మల**

ఈ సమయంలో అటుగా వెళ్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాస్తారోకోను గమనించి అక్కడ ఆగి హరిణి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను ఆదేశించారు. మహిళల భద్రతపై పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**హరిణి మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే**

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కూడా హరిణి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అంత్యక్రియల్లో పాల్గొని హరిణి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూదన్‌రావు, సీఐ శ్రీలక్ష్మి, ఎస్ఐ జీనత్‌కుమార్, గిరిజన సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు రోడ్ల మరమ్మతులు చేపట్టాలి




**- ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక సదుపాయాలు కల్పించాలి : బీజేపీ పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):** గణేశ్ నిమజ్జన శోభాయాత్రను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని ప్రధాన రహదారులు, నిమజ్జన మార్గాల్లో గుంతలను వెంటనే పూడ్చి రోడ్లను మరమ్మతు చేయాలని బీజేపీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ కోరారు. ఈ మేరకు బీజేపీ పట్టణం ఆధ్వర్యంలో కొత్తగూడెం మేయర్ గణేష్ కు వినతి పత్రం అందజేశారు. శోభాయాత్రలో వేలాది మంది పాల్గొనే అవకాశం ఉన్నందున ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు వంటి అత్యవసర వాహనాలకు ప్రత్యేక మార్గం కల్పించాలని కోరారు. అవసరమైన ప్రాంతాల్లో బైపాస్ మార్గం ద్వారా ట్రాఫిక్ మళ్లించేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.
నిమజ్జన మార్గంలో వీధి దీపాలు, పారిశుద్ధ్య సిబ్బంది, తాగునీరు, చెత్త బుట్టలు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని విద్యాసాగర్ కోరారు.
కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనుకుంట్ల రాజా మొగిలి, పట్టణ ప్రధాన కార్యదర్శి చంద్రగిరి రమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు హృదయ్, పట్టణ నాయకులు భాస్కర్ గౌడ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్‌రావు సంతాప సభ





**నకిరేకల్, సెప్టెంబర్ 23 (తెలంగాణ వాణి):** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి బిచినేపల్లి ప్రకాష్‌రావు సంతాప సభ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై ప్రకాష్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రముఖులు, సభ్యులు, తదితరులు పాల్గొని ప్రకాష్‌రావుకు నివాళులర్పించారు.